ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Offices Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

సంపుటి : 14 సంచిక 173 • సికిందరాబాద్ 31—3—1974 ఆదివారం • 4 పేజీలు : 14 పైసలు

జన్మదినము మరియు పెండ్లిండ్లకు
కేక్ లు
NEELAM bakery
అండ్ పౌలిజన్ స్టోర్
బ్యాంక్ స్ట్రీట్. ట్రూప్ బజార్ కార్నర్
హైదరాబాద్ ఫోన్: 57191.
(Khan & Sons)

నాణ్యతకు నాణ్యానికి
మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షటర్స్
తయారు చేయబడును
గణేష్ రోలింగ్ షటర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024 తార్నాకగూడ, సికిందరాబాద్ ✆ ఫోన్: 77757

113017

రైల్వే సిబ్బంది సమ్మె జరిపితే ఎదుర్కోవడానికి చర్యలు

మంత్రివర్గ కమిటీ సమావేశం చర్చ: కేంద్రం కఠినంగా వ్యవహరించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 30 [పి టి ఐ] వచ్చేనెల 10వ తేదీనుండి రైల్వేల సిబ్బంది తలపెట్టిన సమ్మె దానివల్ల ఉత్పన్నమయే పరిస్థితుల నెదుర్కోవడానికి తగిన చర్యల గురించి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేడిక్కడ సమావేశమై చర్చించినది

సమ్మె జరిగే పక్షంలో వరసితి నెదుర్కోడానికి మరి తీవ్రతరం గైకొంటున్న చర్యలను గురించి నేడు సమావేశానికి పత్యేకాహ్వానితుడుగా హాజరైన రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా వివరించారు

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం వర్గీ తాలలో సమావేశమైనప్పుడు ఈ విషయాన్ని తిరిగి చర్చిస్తుంది

మరి మంత్రిత్వశాఖల ఉన్నతాధికారులతో శ్రీ మిశ్రా తదుపరి చర్చలు జరిపారు

సమ్మె పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించే సూచన

రైల్వే సిబ్బంది సమంజసమైన కోర్కెలను గురించి చర్చించడానికి సుముఖంగానే ఉన్నప్పటికీ, సమ్మె పట్ల ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించే సూచనలు కనిపిస్తున్నాయి

రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య ప్రతినిధివర్గం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎ పి శర్మ బాయికాట్యాన నిన్న శ్రీ మిశ్రాను కలుసుకొని రైల్వే పనివారి కోర్కెలను గురించి చర్చించినది

ఈ చర్చలు సఫలమైనా 25 తేదీ నుండి కొనసాగుతాయి

టెక్నికల్ సూపర్వైజర్ల ఉద్యమం సిలిపివేత

గత 15 రోజులుగా సాగిస్తున్న "రూల్ పకారం పని" ఉద్యమాన్ని రైల్వే టెక్నికల్ సూపర్వైజర్లు నేడు విరమించారు వారి కోర్కెలపై మూడు నెలలోగా నిర్ణయం తీసుకొనగలమని రైల్వే బోర్డు ఇచ్చిన హామీని పురస్కరించుకుని వారు తమ ఉద్యమ విరమించారు

పాట్నాలో కర్ఫ్యూ తొలగింపు

పాట్నా మార్చి 30 పి టి ఐ) కలోలా దస్థ్యా గత 12 రోజులుగా పాట్నాలో అమలు జరిగిన కర్ఫ్యూను నేడు నుండి తొలగించారు పరిస్థితి నెలకొన్న దృష్ట్యా అధికారుల ఉదర్యలగైకొన్నారు

బీహార్‌లోని మరో రకు పటనాలలో విధించిన కర్ఫ్యూను ఇదివరకే తొలగించారు

వంతులవారీ నిరాహార దీక్షలు

మంత్రివర్గం రాజీనామా ఉన్నత పదవులలో ఉన్న అవినీతి పరులైన 11 మంది తొలగింపు ధరల పెరుగుదల నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి పాటిస్తున్న ఉద్యమంలో భాగంగా విద్యార్థులు ఇటు నిటుగా 12 గంటల సేపు వంతులవారీగా నిరాహార దీక్ష జాతీయకమాన్ని నేడు ప్రారంభించారు.

బ్రాంచి పోస్టుమాస్టర్ల అలవెన్సు హెచ్చింపు

న్యూఢిల్లీ మార్చి 30 పి టి ఐ బ్రాంచి పోస్టుమాస్టరు ఇతర పార్ట్ టైమ్ ఉద్యోగుల అలవెన్సులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినది గత సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ఈ హెచ్చింపు వర్తిస్తుంది ఈ హెచ్చింపువల్ల ప్రభుత్వానికి సాలుకు 189 లక్షలు ఖర్చవుతుంది 90 వేల మందికి దీనివల్ల లాభం చేకూరుతుంది

నాలుగవ తరగతి పాఠ్యగ్రంథంలో రష్యాపై నిందాపూర్వకమైన వ్యాఖ్యలు

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్ మార్చి 30

రాష్ట్రంలో వివిధ పాఠశాలలలో చదువుతున్న పిల్లలకు స్వీకరించిన పాఠ్య గ్రంథాన్నంతటినీ ప్రభుత్వం పరిశీలించాలని విధానసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేమన సత్యనారాయణ పీపుల్స్ డెమోక్రాట్ నాయకుడు శ్రీ ఎ శ్రీరాములు నేడు కోరారు.

శ్రీ వి కృష్ణ ఒక సావధాన తీర్మానంపై పసగిస్తూ నగరంలో ఆంధ్ర యువతీ మండలి సమీక్షించే పాఠశాలలో నాలుగవ తరగతిలో చదివే ఇంగ్లీషు పాఠ్యగ్రంథంలో సోవియట్ రష్యాను గురించి నిందాపూర్వకంగా రాసిన ఈ కింది వాక్యాలను చదివి విపి వారు హర్యానాలో విద్యాశాఖ డైరెక్టర్‌గా పనిచేసి రిటైరైన శ్రీ ఎస్ కె అగర్వాలా ఈ పాఠ్యగ్రంథాన్ని నిషేధించారు

"సోవియట్ రష్యాలో ప్రజలు దుర్భరమైన జీవితం గడుపుతున్నారు ఎ తోటివారిపట్ల దేశభక్తులను ఉంటుంది వారికి బానిసలుగా తిండి మాత్రమే లభిస్తుంది పనిచేసే వారు జీవితమే దేశభక్తులను చిత్రమైన జీవితం గడుపుతున్నారు కొన్ని నియమనిబంధనలకు కట్టుబడి జీవించవలసివస్తుంది పవిత్రమైన బైబిలు గ్రంథం ఎవరూ తదవడానికి వీల్లేదు దేవుణ్ణి కీర్తిస్తూ పాట పాడడానికి కూడా వీలేదు పాఠశాలలో కోరింపే పాటలే పాడాలి బాలికలెవరూ పట్టువస్త్రాలు ధరించడానికి కూడా వీల్లేదు"

"ప్రభుత్వం నడిపే దుకాణాలలో ఏదైనా వస్తువు కొనదలచుకుంటే తనవంతు వచ్చేవరకు ఎంతో సేపు నిరీక్షించ వలసి ఉంటుంది రిక్షాలో ప్రయాణం చేయాలన్నా టికెట్ కోసం ఎంతో సేపు ఓపికతో నిరీక్షించవలసి ఉంటుంది కొన్ని సందర్భాలలో రైలుకూడా తప్పిపోతుంది".

ఈ పుస్తకంలో రష్యా గురించి మరి కొన్ని చిత్రమైన విషయాలు ఉన్నాయి రష్యాలో వారానికి ఐదే రోజులు పని తీసుకోవడానికి అక్కడి ప్రజలకు అదికారం ఉండదు అంటే అన్ని రోజులూ వారు పనిచేయవలసిన అవసరం లేదు ఆనదేశంలో అందరూ ఒకే రోజు పని తీసుకోవడానికి వీలుగా సెలవు ఉన్నట్టు అదేశంలో ప్రజలకు ఈ విధంగా కలసి

(మిగతా 25 పేజీలో)

ప్రావిడెంట్ ఫండ్, పోస్టాఫీసు బ్యాంక్ డిపాజిట్లపై హెచ్చువడ్డీ

వనరుల సమీకరణకై పొదుపును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ మార్చి 30 (పి టి ఐ) పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతాలు సర్టిఫికెట్లు టిమ్ డిపాజిట్లు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీ రేటును ఏ ప్రిల్ ఒకటవ తేదీ నుండి పై దానిని నిర్ణయించినట్టు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించినది

పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ రేటును నాలుగు నుండి ఐదు శాతానికి పెంచుతూ తాయిత్ అకౌంట్లకు, ప్రావిడెంట్ ఫండ్ ఖాతాకుకూడా యీ కొత్త వడ్డీ రేటు వర్తిస్తుంది

పబ్లిక్ అకౌంట్ సెక్యూరిటీ డిపాజిట్ ఖాతాలకు యీ హెచ్చింపు వర్తించదు

ఏప్రిల్ ఒకటి తరువాత కొనుగోలు చేసే ఏడేళ్ల కాలపరి సేవింగ్స్ సర్టిఫికెట్లపై 8 1/4 శాతం వడ్డీ చెల్లిస్తారు

పబ్లిక్ ప్రావిడెంట్ ఖాతాలపై వడ్డీ పాయింట్ 8 శాతం వడ్డీ చెల్లిస్తారు కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలపై ఆరున్నర శాతం వడ్డీ చెల్లిస్తారు

బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ హెచ్చింపు

బొంబాయి - వాణిజ్య బ్యాంకులలో సేవింగ్స్ ఖాతాలు టర్మ్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటును ఏ ప్రిల్ 15 తేదీనుండి పై చుతూ రిజర్వుబ్యాంక్ నేడు ఆదేశాలు జారీ చేసినది.

ఈ హెచ్చింపు పాయింట్ 25 శాతం నుండి ఒకటి శాతం వరకు ఉన్నది

పొదుపును ప్రోత్సహించి నిధుల సమీకరణకు అనుకూల వాతావరణం కల్పించడానికి యీ చర్యలు గైకొంటున్నట్టు రిజర్వుబ్యాంక్ వివరించినది

సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలపై వడ్డీ రేటును లాంగు నుండి ఐదు శాతానికి పెంచారు ఇదు సంవత్సరాలకు పైబడిన ఫిక్స్డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 6 శాతానికి పెంచారు అలాగే ఇతర డిపాజిట్లపైకూడా హెచ్చు వడ్డీ చెల్లిస్తారు.

ధరల పెరుగుదల పట్ల నిరసనగా కాకినాడ బంద్

కాకినాడ మార్చి 30 పి టి ఐ పౌర విద్యార్థి సంఘం ఇచ్చిన పిలుపుపై నేడు ఇక్కడ బంద్ జరిపిన సందర్భంగా జాతీయ సభ చిరోయింది

తరువాత విద్యార్థులు ఊరేగింపు జరిపి ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

ఊరేగింపు అనంతరం జరిగిన సభలో విద్యార్థులు గుజరాత్ బీహార్ ఆందోళనలలో మృతి చెందినవారికి అంజలి ఘటించారు

ఇటువంటి బందులే నిన్న నెల్లూరులోను రాజమండ్రిలోను జరిగాయి

ఉభయ శాసనసభల సమావేశాలు వాయిదా

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, మార్చి 30

రాష్ట్ర విధానసభ, విధానపరిషత్తుల సమావేశాలు నేడు నిరవధికంగా వాయిదాపడినవి: రాష్ట్రశాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 18 నుండి జరుగుతున్నాయి.

అసెంబ్లీలో ఈసారి 11 బిల్లుల పరిశీలన

(ఆంధ్రభూమి పత్రినిధి
హైదరాబాద్ మార్చి 30

విధానసభ బడ్జెట్ సమావేశాలు నేడు నిరవధికంగా వాయిదా పడినవి ఈసారి పదిరోజుల సమావేశాలలో మొత్తం 11 బిల్లులు ఆమోదించారు.

సభ వాయిదా పడినప్పుడు పరిశీలన జరిపిన బిల్లులు: కాంగ్రెస్ 214 పోలీసు డెమోక్రటిక్ ఫ్రంట్ 11, కమ్యూనిస్టు పార్టీ 8 పీపుల్స్ డెమోక్రాట్స్ 8 పీపుల్స్ డెమోక్రాట్స్ 8 మజ్లిస్ ఇతిహాదుల్ ముస్లిమీన్ 2 మార్క్సిస్టు 1 రిపబ్లికన్ 1 ఇండిపెండెంట్ వారి వేర్పిడితోనూ 20 శాసనాలు 9.

మతోన్మాద, ఫాసిస్ట్ సంస్థల నిషేధానికి యం. పి.ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ మార్చి 30 పి టి ఐ) ఆర్ ఎస్ ఎస్ అనందమార్ శివసేన లాంటి తదితర మతోన్మాద ఫాసిస్ట్ సంస్థలను నిషేధించవలసిందిగా కోరుతూ కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన 31 మంది పార్లమెంటు సభ్యులు నిన్న ప్రధానికి ఒక మెమొరాండం సమర్పించారు

మొత్తం 116 మంది పార్లమెంటు సభ్యులు ఆ మెమొరాండంపై సంతకాలు చేశారు

ధరల పెరుగుదలపట్ల నిరసనగా అఖిలపక్ష సమితి ఊరేగింపు

ఉప ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పణ

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్ మార్చి 30

రాష్ట్రంలో నిత్యావసర వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోవడం పట్ల నిరసనగా నేడు అఖిలపక్ష కార్యాచరణ సమితి రాష్ట్ర విధాన సభలోనూ సచివాలయం వద్దకు వార్మిహార్ వద్దనుండి ఊరేగింపుగా వచ్చి సీ తరఫ శ్రీ పిడి తంగారెడ్డికి దేవులపల్లి ముఖ్యమంత్రి శ్రీ జి వి సుబ్బారెడ్డికి ఒక మెమొరాండం సమర్పించింది

నిత్యావసర వస్తువులను అక్రమంగా నిలువచేసే వారిని అక్రమ లాభాలకోసం కృత్రిమంగా కొరత దాచిన ముఖ్యవస్తువులను ప్రజలకు చౌకధరలకు అఖిలపక్ష కార్యాచరణ సమితి తన మెమొరాండంలో ప్రభుత్వాన్ని కోరింది

ప్రజలకు నిత్యావసరవస్తువులను చౌకగా పంపిణీ చేయవలసిన పక్షంలో ప్రజల కోర్కెలను నెరవేర్చుకొనడానికి అఖిలపక్ష కార్యాచరణ సమితి కమ్యూనిస్టు కొనసాగించవలసి వస్తుందని. ఈ విషయంలో జరిగిన అలక్ష్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి యుంటుందని వారా మెమొరాండంలో హెచ్చరించారు

వ్యాపారస్తులు నిత్యావసర వస్తువులను తమ గోదాములలో అక్రమంగా నిలువచేసి దాచి ఉంచుతూ అత్యధికమైన కొరతను సృష్టిస్తున్నారని, ప్రభుత్వం అక్రమ నిల్వదారులను అక్రమ లాభార్జన పరులను అదుపులో పెట్టడం ద్వారా ధరలను అదుపులో పెట్టడం లో విఫలమైందని వారు ఆ మెమొరాండంలో ఆరోపించారు

విధాన సభ సభ్యులు శ్రీమతి జె ఈశ్వరీబాయి, శ్రీ నలహాదీన్ ఉవైసీ సోషలిస్టు నాయకుడు శ్రీ సీతారాం సింగ్ లు కూడా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి సత్యనారాయణ రెడ్డి ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించారు

ఊరేగింపును అసెంబ్లీ భవనానికి దూరంగా నిలిపివేయడంవలన వచ్చి అఖిలపక్ష కార్యాచరణ సమితి ప్రజాస్వామ్య పద్ధతిలో కర్ఫ్యూ ఆంక్షలు అమలులో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి అక్కడ లేనందున ఉప ముఖ్యమంత్రి శ్రీ జి వి సుబ్బారెడ్డికి తన మెమొరాండంను అందజేసింది

తరువాత ఇందుపై డెప్యుటీ సభ్యుడు శ్రీ సి విశ్వేశ్వరరావు ముఖ్యమంత్రికి మెమొరాండం పత్రిని అందజేశారు

ఈ విషయమై శ్రీమతి జె ఈశ్వరీబాయి సభలో పనిగట్టి చదివారు కాని సీ తరఫ అదుకు అర్థవంతంగా దేనుతూ ఏసభ్యుడూ మెమొరాండంపై పరిగణించడానికి అసలు నిబంధనలు అనువదించవని చెప్పారు

'మారిసర్-10' యుద్ధ గమనం చేరిక

పనడూ, (కాలిఫోర్నియా మార్చి 30 యు పి ఐ) అమెరికా వియోగించిన మారిసర్-10 రోదసినౌక సన్నని బుధ గమనానికి దేశ అక్కడ దృశ్యాలను ఫోటోలు పంపింది

మొత్తం సౌకర్యవంతమైన సమాచారాన్ని "హార్డ్ డిస్క్"లో హార్డ్ డిస్క్‌లో ఒక జ్ఞాపకంగా భద్రపరిచారు

భూమికి 9 కోట్ల 10 లక్షల కిలోమీటర్ల దూరంలో బుధగ్రహం ఉన్నది

బోగస్ హరిజన హాస్టళ్లు నిర్వహిస్తున్న నలుగురి అరెస్టు

కాకినాడ మార్చి 30 పి టి ఐ ఇక్కడికి సమీపంలోని మండపేటలో హరిజన హాస్టళ్లు నిర్వహిస్తున్నట్టు దేబుతూ మోసగిస్తున్నారనే ఆరోపణపై నలుగురు వ్యక్తులను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్ ఎన్ టూపాలి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె కృష్ణారావులు నేడు అరెస్టు చేశారు

సబార్డినేట్ ఆఫీసుల్లో పనిచేసేవారికి స్పెషల్ క్వాలిఫైయింగ్ పరీక్షలు

విధానసభలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్ మార్చి 30

ఇంటర్మీడియట్ లోపు సబార్డినేట్ ఆఫీసులలో పనిచేసే ఈ పాంతీయులకాని వారిలో స్పెషల్ క్వాలిఫైయింగ్ పరీక్షలు ఉత్తీర్ణులయినవారి ఉద్యోగాలను క్రమబద్ధం చేయడానికి ఉత్తర్వులు జారీచేసినట్లు నిన్న విధానసభలో ముఖ్యమంత్రి తెలియచేశారు

ఎ శ్రీరాములు వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఇటీవలి కాలంలో సబార్డినేట్ ఆఫీసులలో పనిచేసే అంధ్రదేశపు ఉద్యోగులు స్పెషల్ క్వాలిఫైయింగ్ పరీక్షలో పాలొనడానికి అనుమతి కోరగా జిల్లా కలెక్టర్‌వారిని అనుమతించినవి తెలిపారు

రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ జరిపే స్పెషల్ క్వాలిఫైయింగ్ పరీక్ష సెకండరీ యేట్ డాక్టరేట్‌లో పనిచేసే అభ్యర్థులకు ఉద్యోగాలివ్వడానికి కమలదం చేయడానికి ఉద్దేశించినదని సబార్డినేట్ కార్యాలయాలలో పనిచేసే వారికోసం కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కేంద్ర న్యాయ శాఖ మాజీ మంత్రి సేన్‌పై వంచన నేరం క్రింద ఛార్జిషీట్ చాటులు

న్యూఢిల్లీ మార్చి 30 పి టి ఐ) కలకత్తా నుండి వెలువడే దినపత్రిక "బసుమతి" యాజమాన్యం దేశక్రియంచుకోవడంలోను, నిర్వహణలోను, దురుద్దేశాలతో కుట్రపన్నడం వంటి చేయడం, దొంగ లెక్కలు చూపడం మొదలైన నేరాల క్రింద కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి శ్రీ ఎకె సేన్‌పై కేంద్ర నేర పరిశోధన సంస్థ సిబిఐ ఛార్జిషీట్లు దాఖలు చేసినది.

ఢిల్లీలోని పటియాలా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్ కె పసారీ న్యాయస్థానంలో నేడీ అభియోగ పత్రాలు దాఖలు చేసారు

"బసుమతి" దిన పత్రిక ముద్రాపకుడు ప్రచురణకర్త అయిన శ్రీ ఎస్ సి మజుందార్‌పై కూడా వివిధ నేరాల క్రింద అభియోగ పత్రాలను విడిగా కోర్టులో నేడు సి. బి ఐ దాఖలు చేసినది

కేంద్రంలో న్యాయశాఖ మంత్రిగా ఉన్న కాలంలో "బసుమతి పత్రికా సంస్థ"మీద హర్షాతిరేకంతో ఒక జ్ఞాపకపత్రం వ్రాశారు

ఘటనకు 9 కోట్ల 10 లక్షల విలువదూరంలో బుధగ్రహం ఉన్నది

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాల హెచ్చింపునకు కృషి

విధాన సభలో మంత్రి రాజారామ్ ప్రకటన

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్ మార్చి 30

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను పెంచడానికి సింగరేణి గనుల మేనేజ్‌మెంటుతో, 'లిగ్నైట్ కార్పొరేషన్‌కు నివేదించి పనిచేస్తున్నట్టు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి రాజారామ్ నేడు విధాన సభలో చెప్పారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి బొగ్గు సరఫరా తగ్గడంపై పరిశీలిస్తున్న పాదాన్ని తీసుకోవడానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు

కొత్తగూడెం థర్మల్ కేంద్ర 'ఎ' విభాగానికి వెంటనే సరఫరాలు పెంచడానికి అక్కడ విద్యుత్ శక్తి ఉత్పత్తి దెబ్బతిన గలదని శ్రీ రాజారామ్ చెప్పారు

సింగరేణి గనుల నుండి ఆ విభాగానికి సరఫరా అయే బొగ్గు రోజువారీ వినియోగము కంటే తక్కువే ఉంటున్నదనీ గత నెల రోజులకుమి దీ అవసరమే ఉన్నదనీ అయితే విద్యుత్ శక్తి ఉత్పత్తికి మా తరఫున కలగలేదనీ ఆయన చెప్పారు

గనుల వద్ద గత ఫిబ్రవరి 22వ తేదీన 52 వేల మెగా టన్నుల మేర ఉన్న నిల్వ మార్చి 29వ తేదీ 20 వేల మెగా టన్నులకు తగ్గిపోయిందని ఆయన చెప్పారు రోజువారీ అవసరాలకు సుమారు వేయి మెగా టన్నుల మేర తక్కువగా బొగ్గు సరఫరా అయిందని రోజుకు 8 వేల మెగా టన్నుల మేర బొగ్గు అక్కడ వినియోగమవుతుందని ఆయన చెప్పారు

ప్రస్తుత పరిస్థితే కనక కొనసాగితే కొత్తగూడెం థర్మల్ కేంద్రం మూతపడే పరిస్థితి ఏర్పడగలదని ఆ తీర్మాన ప్రతిపాదనకు తోడుగా ఇచ్చిన శ్రీయుతులు సయ్యద్ కాశీయ్య కె నారాయణ ప్రభృతులు చెప్పారు మదనపల్లి బొగ్గు సరఫరా జరుగకపోవడం వల్ల మూతపడుతున్న పరిశ్రమలు రాష్ట్రంలోని కేంద్రాలు సరఫరా జరుగకపోవడం వల్ల కూడా మూతపడ్డ పరిస్థితి ఏర్పడగలదని కూడా వారు ఆరోపించారు.

వరంగల్ అగ్ని ప్రమాదంలో సినిమాహాల్ ధ్వంసం

వరంగల్ మార్చి 30 (పి టి ఐ.) ఇక్కడ నేడు సంభవించిన పెద్ద అగ్ని ప్రమాదంలో దురాకాశాలు-తిరం అనే సినిమా థియేటర్ పూర్తిగా కాలిపోయింది. అగ్ని మాపకదళంవారు కాపాడినప్పటికీ, సినిమా థియేటరును మాత్రం ధ్వంసం కాకుండా కాపాడగలిగారు

ఈ అగ్ని ప్రమాదానికి కారణమేమీ ఇంకా తెలియరాలేదు.

నేడే భారత వైమానిక దళ 41వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 30 (పి టి ఐ) రేపటి రోజున జరగనున్న భారత వైమానికదళ 41వ వార్షికోత్సవం సందర్భంగా వైమానికదళ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి వి వి. గిరి తదితరులు ఇందిరాగాంధీ రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సందేశాలు పంపించారు.

పంచాంగం

ఆదివారం, మార్చి 31

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సర ఉత్తరాయణ వసంత ఋతౌ ఫాల్గుణ మాసే శుక్ల పక్షే అష్టమి సాయం తరం గం 6.13 నిలు వరకు తదుపరి నవమి అర్ధరాత్రి పశ్చాత్ గం 1.15 నిలు వరకు తర్వాత పునర్వసు నక్షత్రం వర్జ్యం రాత్రి గం 12.32 నిలు నుండి గం. 2.08 నిలు వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము పరుగుజాములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకులేవన్నూ క్రీడారంగ సంబంధ విషయములకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు పనులకు ముఖ్యమైనవి. గృహములకూ భూములకూ లాభగోల చేయుటకూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపార రంగం.. నిండు అంగారములు సాకులు, క్షీణ ధర తగ్గును. మానెలు మూసగింపులు, పత్రి, జనపనార, యుధాతధముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం 31, మార్చి 1974

అయోమయ పథంలో

అధిక ధరల విషయంలో కేంద్రం ప్రజల్ని ఎలాగూ ఆదుకోలేదు.- సరే పోనిద్దాం - ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ వంటి పెద్దలు "పుండు మీద కారంచల్లినట్లు" ప్రసంగించడం దేనికి, అధిక ధరల సమస్య విషయంలో చవాన్ గారు ప్రతి సందర్భంలోనూ ప్రజల మనస్సును మరింత నొప్పించేట్లు మాట్లాడుతున్నారు:- మొన్న శుక్రవారంనాడు లోక్ సభలో కొందరు సభ్యులు ఈ సమస్యనే తీసుకొని చవాన్ గారి మీద ప్రశ్నలవర్షం కురిపించారు:- వాటికి జవాబుయిచ్చిన జవాబులు విడ్డూరంగా ఉన్నాయి:- ధరల అదుపునకు ప్రభుత్వం యథాశక్తి ప్రయత్నిస్తున్నదట:- ఇప్పుడున్న స్థాయిలో వాటిని స్థిరీకరించడానికి తంటాలు పడుతున్నదట - అయితే "ఉన్న పాటున" వాటిని క్రిందికి దిగజార్చడం అసాధ్యమని ప్రజలు అలాంటి వృథా అడియాసలు పెట్టుకోరాదని ముందలించారు - "ఉన్నపాటున" అంటారేమిటి స్వామీ? సమస్య కొత్తగా ఇవాళే ఉద్భవించినట్లు వర్ణించడం అతి గడుసుతనం - కనీసం రెండు సంవత్సరాలనుండి ప్రజలు చేతులు మోడ్చి "దారుణధరలు తగ్గించండి మహాప్రభో" అంటూ ప్రభుత్వానికి అనునిత్యం మొర పెట్టుకొంటున్నారు:- అందుకు సకల యత్నాలూ చేస్తామని సాక్షాత్తూ చవాన్ గారే ప్రతిసారీ అభయమిస్తూ వచ్చారు:- రెండేళ్లగాధను ఒక్క సారిగా విస్మరించి ప్రజలేదో ఇవాళ అకస్మాత్తుగా గోంతెమ్మకోర్కె కోరినట్లు విమర్శించడం చవాన్ వంటిమాన్యులకెలాగైనవుతుంది.- రెండేళ్ళలోనూ ప్రభుత్వం చేసిన కృషి శూన్యం:- ఎప్పటికప్పుడు కంటితుడుపుమాగ్దానాలిచ్చితప్పించుకొంటున్నది:- పతిశివనావసర వస్తువుధరా దారుణంగా పెరిగే రీతిలో బడ్జెట్లు తయారు చేయడం చవాన్ గారి ప్రత్యేక విద్య - సామాన్యుల్ని మధ్య తరగతి వారిని దారుణంగా హింసించడంలో చవాన్ గారికి ఏదో సంతృప్తి కలుగుతుంది - ధరలు నేడు చేరుకొన్న స్థాయి పరమ దారుణమైనదీ:- కృతకమైనది;- అని తాను సెలవిచ్చిన చవాన్ గారు నిమ్మకు నీరెత్తినట్లు నిర్మొహమాటంగా "నేటి స్థాయిలో స్థిరీకరించడానికి ప్రయత్నిస్తాం" అంటూ సెలవిస్తున్నారు

ప్రజలు మొరపెట్టుకొంటున్నది అదికాదు - వాటిని తగ్గించాలి:- "నేటి స్థాయి" అనేమాటలకు అర్థంలేదు - ధరలు గంటగంటకూ పెరుగుతున్నాయి:- అడియాసలు పెట్టుకోవద్దని ఎదురు దిరిగి చవాన్ గారు మాట్లాడటం అద్భుతం:- అకస్మాత్తుగా కానీ క్రమేణా కానీ ధరల్ని తగ్గించే శక్తి అసమర్థతలేదు:- కేవలం మాటలగారడీతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తున్నది:- నోటలోనవ్వి నొసటితో వెక్కిరించిన సామెతగా ప్రభుత్వమే జీవనావసర వస్తువుల ధరల్ని రోజురోజుకూ పెంచుతున్నారు:- చవాన్ గారు లోక్ సభలో ప్రసంగించిన రోజునే అదే లోక్ సభలో మరొక మంత్రిగారు వేరొక ప్రకటన చేశారు - సామాన్యుడికి కావలసిన మిల్లువస్త్రాల ధరల్ని 30 శాతం పెంచడానికి నిశ్చయించినట్లు మంత్రిగారు వెల్లడి చేశారు — ఎందుకయ్యా అంటే వస్త్రోత్పత్తి రెండింతలు చేయడానికట! వస్త్రాల కొరత తీర్చడానికి ఉత్పత్తిని 40 కోట్ల మీటర్ల నుండి 80కోట్ల మీటర్లకు పెంచాలని మిల్లుయజమానుల్ని ఆదేశించారట:- వస్త్రాలకొరత తీరుతుందని ప్రజల సంతోషించాలా, వాటి ధర అమాంతం 30 శాతం పెరిగిందని రోదించాలా? ఈ లెక్కన సామాన్యులు బతకట్టుకోవడం త్వరలోనే మానేసి దిగంబరులుగా తిరగవలసి వస్తుంది:- ఒక్క దెబ్బతో బట్ట అనేది విలాసవస్తువుగా మారిపోయింది. తిండి సంగతి సరేసరి! ప్రతి ఆహార పదార్థం ధర గంటగంటకూ పెరుగుతున్నది - నెయ్యి నూనె, పప్పు దినుసులు మొదలైనవాటి వాడకాన్ని మధ్యతరగతివారు సైతం క్రమంగా మానుకొంటున్నారు:- ధరలకు ఓదండం పెట్టేసి కేవలం దేవుడిమీద భారమంతామోపి నీరసంగా బ్రతుకులాగుతున్నారు:- నిన్నగాక మొన్న గోధుమధర పెంచారు:- పంటలు ఎంతబాగా పండినా మార్కెటులో బియ్యం ధర దిగిరావడంలేదు:- గోధుమ టోకు వ్యాపారాన్ని చేబట్టి ప్రభుత్వం చేతులుకాల్చుకుంది.- ప్రస్తుతం కొత్త పాలసీని ప్రకటించింది:- అందులో మళ్లీ బోలెడన్ని అవకతవకలు వాటి నుండి కొత్త సమస్యలు. ఉద్భవించక తప్పదు:- అప్పుడు ప్రభుత్వం పాలసీని మళ్లీ సవరిస్తుంది:- ఇలా మాసికలు వేసుకొంటూ పోయేపద్ధతి ఎంతకాలం సాగుతుందో దేవుడికే తెలియాలి - దేజేతులారా సృష్టించుకొంటున్న అయోమయం నుండి ఎలా బయటపడాలో తెలియక కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వం ఒక అయోమయం నుండి మరొక అయోమయానికి నడచుకొంటూపోతున్నది - అడుగడుగునా ధనికవరాల భారీ పారిశ్రామిక వాణిజ్య వరాల ఒత్తిడులకు లొంగిపోతూ వాళ్లడిగిన మినహాయింపులు ఇచ్చివేస్తూ ఇటు ప్రజల్ని కల్లబొల్లి కబుర్లతో బోల్తాకొడుతూ కాలక్షేపం చేస్తున్నది:- ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించడం వృథాశ్రమ - ధరలు ప్రభుత్వం అదుపును ఏనాడో అధిగమించాయి:- అంచేత ప్రభుత్వ పతినిధుల హామీలకు గుడ్డి గవ్వంత విలువకూడా లేకుండా పోయింది - అసలు ప్రజలకు తోడ్పడాలనే ఉద్దేశం ఉంటేకదా తక్కినవి ఆలోచించాలి? వరమీయని వేల్పులకు ఎంత మొక్కినా దండుగ:- పరిస్థితు లిలాగే క్షీణిస్తూ వుంటాయి:- ధనికవర్గాలు ఇలాగే తగబలుస్తూ ఉంటాయి:- అగ్రకులు ఇంతా చక్కిస్తోతుంటారు:-

సినిమా థియేటర్ల జాతీయకరణ కోరుతూ తీర్మానం

అసెంబ్లీలో అసంపూర్తిగా చర్చ

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, మార్చి 30

సినిమా థియేటర్లను జాతీయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ శ్రీ పరుచూరి రామారావు తీర్మానం ప్రవేశపెట్టిన అనంతరం తీర్మానంపై సాధ్యమైనంత అసంపూర్తిగా చర్చ జరిగినది

ఈ పరిశీలనకు జాతీయం చేస్తే ప్రభుత్వం సాలీనా 20 కోటి రూపాయలు ఆదాయం గలదని శ్రీ పరుచూరి రామారావు తీర్మాన వ్యాఖ్యానించారు ఈ వ్యాఖ్యానిస్తూ ఇదే కాకుండా ఎమీ ఆక్షేపణలేని ఆయన అన్నారు

సినిమాలలో అసభ్య లైంగికదృశ్యాలు ప్రదర్శించడంపట్ల ఆయన ఏకాంగా నిలిచిన తూ ఇది చలనచిత్రాలు యువకులు విద్యార్థుల మనః పవృత్తిపై చెడు ప్రభావం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు

సినిమాధి యేటర్లను జాతీయం చేయడం లాభదాయకం కాదని, ప్రభుత్వానికి ఇది అదనపు భారమని శ్రీ కె. పట్టాభిరామారావు అన్నారు

జున్నుల ధర పెరుగుదల

ఎగుమతి ఆపాలని సర్వక సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ మార్చి 30

నగరంలో జున్నులధరలు రోజురోజుకూ పెరుగుతూ వుండటం అద్భుతం శ్రీ టి. జగన్నాథం ఆందోళన వ్యక్తం చేస్తూ ఇతర పాలకు ఎగుమతి చేయడం ఈ వారం రోజులలో ఎక్కువైనందువల్ల ధర ఈ విధంగా పెరిగిపోయిందని చెప్పారు.

జున్నుల ఎగుమతికి పర్మిట్లు జారీ చేయడము నెంటనే నిలిపివేసి ఈధర మరింత పెరిగిపోకుండా నిరోధించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు

జున్నుల ధర ఇదేవిధంగా పెరుగుతూ పోతే ఇప్పటికే అవ సపడుతున్న పేద ప్రజల ఇబ్బందులు మరింత పెరిగిపోతాయని ఆయన ఒక ప్రకటనలో అన్నారు.

గోధుమల సరఫరా పథకంలో భాగం ప్రభుత్వానికి తోడ్పడుతుందని చిల్లర వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జగన్నాథం చెప్పారు సివిల్ సప్లయిస్ శాఖ డైరెక్టర్తోనూ ఇదే శాఖకు చెందిన ఇతర అధికారులతోనూ తాము ఈవిషయం చర్చించామనీ ఇదివరకే ఉన్న అహార ధాన్యాలు సెన్సులో గోధుమల వ్యాపారానికి సంబంధించిన అనుమతి కూడా చేర్చవలసిందని చిల్లర దుకాణదార్లకు ఈ అధికారులు సలహా ఇచ్చారనీ ఆయన చెప్పారు.

హిందూమహాసముద్ర ప్రాంతంలో శాంతికి ముప్పు

అమెరికా, రష్యా చర్యలపై నవ చైనా వార్తాసంస్థ హెచ్చరిక

హాంకాంగ్, మార్చి 30 యుపిఐ

అమెరికా రష్యా రెండూ హిందూ మహాసముద్రం నుండి తమ లోతాతికి ముప్పు తప్పుతున్నాయని చైనా ప్రభుత్వ అధికార వార్తాసంస్థ అయిన నవచీనా వార్తాసంస్థ విమర్శించింది

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అనిశ్చిత పరిస్థితికి మూలకారణాన్ని తొలగించడానికి ఆ ప్రాంతంలో రెండు అగ్రరాజ్యాల దురాక్రమణ, రాజ్యవిస్తరణ చర్యలను అరికట్టడం అవసరమని హిందూ మహాసముద్ర ప్రాంతదేశాలుగుర్తించినవని చైనా పేర్కొన్నది

గాలిమోడీపై తమ నౌకా స్థావరం విస్తరణకు అమెరికా తలపెట్టినదని హిందూ మహాసముద్రంలో తమనౌకాదళ పాటవాన్ని రష్యా పెంచినదని నవచీనా వార్తా సంస్థ పేర్కొన్నది

సింగరేణి అధికారులకు బసిరెడ్డి సలహా

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్ మార్చి 30

సింగరేణి కొత్తగూడెంలో సాంకేతిక సాంకేతికేతర అధికారుల సమ్మేళనం గూర్చి పరిశీలన ఎంతో శ్రీ పి బసిరెడ్డి నేడు రాష్ట్ర విధాన సభలో వెల్లడించారు ఈ అధికారులు తమ తోటి ఉద్యోగులను ఇబ్బందులను మళ్లీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించవలసిందిగా సలహా ఇచ్చారు.

సావధానంగా తీర్మానంపై పసంగిస్తూ వేతనాల స్కేళ్ళు హెచ్చింపు వలన పత్ర అధికారికి కలిగిన నందు యాజమాన్యం చాలా లాభం చేకూరాలనదని మంత్రి అన్నారు.

జస్టిస్ పూర్ ఫ్యాక్టరీ తొలగించిన సిబ్బందికి ఉద్యోగాల హామీ

న్యూఢిల్లీ మార్చి 30 (పిటిఐ)

అమ్రోహా లోని జస్టిస్ టెక్స్ టైల్ కంపెనీకు చెందిన తొలగించబడిన సిబ్బందికి తిరిగి ఉద్యోగాలలో చేర్చుకొనే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నిన్న లోక్ సభలో కార్మికశాఖ ఉపమంత్రి బాలగోపిందర్ వర్మ హామీ ఇచ్చారు

సమ్మెకు దిగిన సిబ్బంది పక్షంలో పనిచేయడానికి సిద్ధపడుతున్నదని ఇంతకు కంటే హామీ ఇవ్వడం జరిగిందని మంత్రులు ఇచ్చిన హామీలపై అధారపడి సమ్మెను విరమించుకోగలరా అని లోగేందరూ ప్రశ్నించారు

తొలగించిన సిబ్బందిని తిరిగి చేర్చుకొనేలేమని ఆ పరిశ్రమ నిర్వాహకులు ఈ కంపెనీ తెలిపినందుల వలనా ఎమిటి? దేశాన్ని ప్రభుత్వం పంపాలిస్తున్నదా? లేక ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడం వలనా అని ఒక కమ్యూనిస్టు సభ్యుడు ప్రశ్నించారు.

బీహార్ రాష్ట్రపతి పాలనలో ఉన్న సమయంలో ఇచ్చినహామీలను మీ ప్రభుత్వం నెరవేర్చుతుందా? అని మరొక సభ్యుడు

బి. హెచ్. ఇ. యల్. ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ (ప్రతిపాదించబడినది)

ప్రకటన నం. 1/74

పై నుదహరించిన సంఘము వారికి ఇట కరగరాలలో అనగా బాంబే ఢిల్లీ ఢిల్లీ హైదరాబాద్, ఎర్రగడ్డ, ఢిల్లీ, హైదరాబాద్ బోయినపల్లి మధ్య ప్రాంతాలలో పది ఎకరములవంకు విస్తీర్ణముగల భూమి కావలసి ఉన్నది మరియు 60 శాతము వీలుగా నుండునట్లు నుండి కండిషనింగ్‌లోనున్న రెండు టూరిస్ట్ కోచ్ బస్సులు కావలెను.

కరువాలు మూర్తి బిల్డర్లు గౌ॥ కార్యదర్శి శ్రీ కె. విష్ణు మూర్తి ఎం.టి.బి.ఎస్. ఆపరేషన్స్, బి. హెచ్. ఇ. యల్, హైదరాబాద్—32 వారితో సంప్రదించవలెను.

పి. ఆర్. సుందరరావు
చీఫ్ ప్రమోటర్

(R 5391)



శుభ వార్త!

డాక్టర్లకు సాధ్యము గాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటి వారు సన్నగను బలహీనులనుబలవంతులుగను చేయబడుదురు. మధుమేహము రక్తపుపోటు తుష్ణ, బొల్లి క్యాన్సరు, సంతానము లేని వారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్సవల్లసంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్స వలన దేహములోని వ్యాధులుతొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును వివరములుకోరువారు పోసు ఖర్చులకు రు 2.00 M.O. పంపవలెను

శ్రీ యోగాశ్రమము
పెద్ద లాలరుపోసు
విశాఖపట్నము

ఉద్యోగం

మిషనరీ అసెంబ్లీగ్ మరియు నిర్వహణలో మాకు సంవత్సరాల కనీసానుభవతో స్థానిక ఫ్యాక్టరీకి ఎల్ ఎమ్ ఇ అర్హతగల కావలెను. లేదా వర్కింగ్‌కూడా నిర్వహించ గలిగినవారికి పాముల పంగలదు దరఖాస్తు పోస్టుబాక్స్ నెం: 250 హైదరాబాద్‌కు పంపవలెను.

నవజీవనం
సర్వోత్కృష్ట పౌండుటకు
డా॥ కర్
ఎల్. మోచ్
చాదరి
గవర్నమెంటు రిజిష్టరుతో
సంప్రదించండి
సం. పదింటు సమయాలు
ఉ॥ 8 గం. టలనుండి రా॥ తి॥ 9 గంటలవరకు
రాయల్ డిస్పెన్సరి
నవరంగ్ టాకీస్ ఎదుట
అంబాగ్ రోడ్, హైదరాబాదు.

జ్యోతిషం, మంత్ర శాస్త్రం

ద్వారా రోగములు పరిహరింపబడును మీ భవిష్యత్తు జ్యోతిషద్వారా సరిగా చెప్పబడును. ప్రేమ వివాహాలకు మీ తత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లల మొదలగు వారికి సరైన సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు.
వేళలు ఉ॥8.00 నుండి 12.00 సా॥4.00 నుండి 8.00 గం. వరకు సంప్రదించండి

ఆర్. శక్తివాలా
బాంపల్లి రైల్వేస్టేషన్‌వద్ద హైదరాబాద్
ఫోన్ 58497
(Khan & Sons)

కనుపించుటలేదు

పై ఫొటోలోగల విద్యాసాగర్ వయస్సు 10 సంవత్సరములు ఇతను 19-3-74 తేదీ నుండి కనపించుటలేదు మాటలు సరిగా రావు పిచ్చివానివలె వుంటాడు అడిగితే అడ్రసు చెప్పగలడు ఎవరికైనా కనపడితే తీసుకొనివచ్చి అప్పగించేవారికి ఖర్చులతో సహా బహుమతి యివ్వగలము.

వాలి వీరప్ప
కాంతప్ప ఆస్పత్రి
అందూరు: హైదరాబాద్‌జిల్లా ఆ. వ
హైదరాబాద్ అడ్రసు
బస్వరాజ్
డిపిటాన్స్‌పోర్టు, పీల్‌ఖానా
(R-5392)

FOR FLOORINGS
KOHINOOR TILES
ARE BEST IN MODERN FASHION
opp ZAMARRUD MAHAL
abid road, hyderabad
ph.37775, tlx. 45800

35సం॥ అనుభవం
దిగుబడి ఇచ్చు బీజములు
మొలకలు వచ్చుటకు అపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
కె. ఆండ్ కె. అసుపత్రి
గౌరిగూడ నియ. పసేరుపా వెనుక, బాడ్‌మండర్ రోడ్, హైదరాబాద్-12 ఆసుపత్రి
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

సౌత్ సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

కాచిగూడ సీనియర్‌లో కెయిస్ లేకు డా దెలివరికొరకు సంబంధించినటి గుడ్స్‌ను 14-4-74 తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగవేలం వేయబడును. అమ్మకానికి వున్న వస్తువులు వేలమునకు రెండురోజుల ముందుగా పనివేళలో కాచిగూడ గుడ్స్ ఆఫీసులో తనిఖీకి లభిస్తాయి.

డివిజనల్ సూపరింటెండెంట్
సికిందరాబాద్
(Pub 495/73-74)

సౌత్ సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

1-6-74 నుండి ప్రారంభించి ఒక సంవత్సరమునకు సికిందరాబాద్‌లో డిపార్టుమెంట్‌గా నిర్వహిస్తున్న క్యాటరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌కు "బన్ కీమ్" సరఫరాకు సౌత్ సెంట్రల్ రైల్వేకు చెందిన భారాత్యక్షుని తరఫున సికిందరాబాద్ చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సీలు వేసిన టెండరు కోరుచున్నారు.

2. కనీసం టాకు అంచనా విలువ రు. 16,000/-

3. టెండరు సరయిన నియమ నిబంధనలతో టెండర్ ఫారాలు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయం క్యాటరింగ్ సెక్షన్, రైల్ నిలయం సికిందరాబాద్-25 నుండి 8-4-74 మధ్యాహ్నం 3.00 గంటలవరకు ఎటి పరిస్థితులోను వాపసు యివ్వనటి ఖరీదు సెట్టుకు రు. 5/- చెల్లించి పొందవచ్చును.

4. ధరావతు పైకం రు 875/- రొక్కం చీఫ్ క్యాషియర్ సౌత్ సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ వారికి 16-4-74 మధ్యాహ్నం 12.00 గంటలలోపు చెల్లించి సదరు రసీదు టెండరు వేయుట అతపరుచవలెను.

5. టెండరు 20-4-74 తేదీ మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించి, హాజరయ్యే టెండరుదారుల సమక్షంలో అదేరోజు మ 12-00 గంటలకు తెరువబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
సికిందరాబాద్
(Pub-496/73-74)

సౌత్ సెంట్రల్ రైల్వే

కాచిగూడ రైల్వేస్టేషన్ ముందు కారుస్థాండు కు

టెండరు నోటీసు

అనుమతి యిచ్చిన తేదీనుండి 2 సంవత్సరాలకాలం కాచిగూడ స్టేషన్‌వద్ద పైపేటు మోటారుకార్లకు కారుస్థాండు నడుపుటకు సీలువేసిన టెండరు కోరుచున్నారు టెండర్ ఫారాలు డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం కమర్షియల్ నిర్మాణం సౌత్ సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ నుండి 10-4-74 తేదీ మధ్యాహ్నం 12.00 గంటల వరకు పని రోజులలో రు. 2/- చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫారాన్ని పోస్టుద్వారా కోరదలచే యెడల అదనంగా రు 1.25 లు పంపవలెను

పరిమితి ధరావతు కింద టెండరుదారు రు 100/- డివిజనల్ క్యాషియర్/సికిందరాబాద్ లేదా సంబంధించిన స్టేషన్ మాస్టరుకు చెల్లించవలెను

టెండరు దక్షిణ పోస్టులో తిరస్కరించిన ఇతరులు డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ప్రత్యేకంగా పిలువబడు చిన పెట్టెలో వేయవలెను టెండరు. డివిజనల్ సూపరింటెండెంట్ కమర్షియల్ సౌత్ సెంట్రల్ రైల్వే సికిందరాబాద్‌కు అడ్రసు చేయాలను టెండరు సీలు వేసిన కవరులోపుచి పైన "కాచిగూడ స్టేషన్‌వద్ద కారుస్థాండు నడుపుటకు టెండర్" అని వ్రాసి 11-4-74 తేదీ మధ్యాహ్నం 15.00 గంటలలోపు ఆఫీసుకు అందజేయవలెను టెండర్ అదేరోజు మధ్యాహ్నం 16.00 గంటలకు తెరువబడును.

ఇతర వివరాలకు డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ సౌత్ సెంట్రల్ రైల్వే సికిందరాబాద్‌వారిని సంప్రదించగలరు
(Pub 497/73-74)

కోటాకన్న తక్కువగా రాష్ట్రానికి ఎరువుల సరఫరా

అసెంబ్లీలో ప్రశ్నల పరంపరకు సమాధానంగా ఉపముఖ్యమంత్రి బి. వి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ మార్చి 30

ధాన్యం లెవీ ఉత్పత్తులనుండి మినహాయించిన సన్నకారు రైతులకు కూడా ఎరువులు సరఫరా చేస్తారని నేడు విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి సిపిఐ ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ లెవీ ధాన్యం సరఫరా చేసిన రైతులకు ఎరువుల సరఫరాలో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలిపారు అయితే లెవీధాన్యం సరఫరా చేయనివారికి ఎరువులు ఇవ్వడం సాధ్యపడదని భావించినట్లు చెప్పారు ఈ సమస్యలతోనే, ఎరువుల సరఫరా కోసం ఇవ్వదలచిన కారులలో లెవీధాన్యం సరఫరా వివరాలను నమోదు చేయడానికి కూడా అవకాశం కల్పించినట్లు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

ఎరువుల సరఫరా కార్డులను వచ్చే జూన్ నెలలో రైతులకు పంపిణీ చేయనున్నట్లు శ్రీసుబ్బారెడ్డి శ్రీ వి. శ్రీకృష్ణ (సిపిఐ) అనుబంధ ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు. కార్డుల పంపిణీ జరగేలోగా ప్రస్తుతం పెరుమీదఉన్న వంటలకు ఎరువులను సరఫరా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు కూడా ఆయన చెప్పారు.

ఎరువుల కంట్రోల్ ఉత్తర్వులో కొన్ని నిబంధనల సడలి పునః పరిశీలించవలసిందిగా ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినదని ఉపముఖ్యమంత్రి తెలిపారు

కేంద్రం నిర్వహణలోనుండి కాకుండా ఇతరులు జరిగే ఎరువుల పంపిణీలో అవినీతి, అక్రమాలు, బ్లాక్‌మార్కెటింగ్ సాగుతున్నదని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో ఉపముఖ్యమంత్రి ఏకీభవించారు అందువల్లనే ఎరువుల పంపిణీలో కొత్త పద్ధతిని ప్రభుత్వం రూపొందించినదని కూడా ఆయన అన్నారు

శ్రీ పి. జనార్దనరెడ్డి (కాంగ్రెస్) శ్రీ సుబ్బారెడ్డి జవాబు చెబుతూ; ఎరువుల పంపిణీలో తేంగాణా జిల్లాలకు న్యాయం చేకూర్చడానికి హామీ ఇస్తారు.

ఎరువుల అంతర్రాష్ట్ర రవాణాను నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం నిషేధించినదని ఆయన పేర్కొన్నారు శ్రీ వి. ఉమాశంకర్ మరికొందరు సభ్యుల ప్రధాన ప్రశ్నకు సమాధానం చెబుతూ, రాష్ట్రానికి 1972-73 సంవత్సరంలో ఎరువుల సరఫరాకు నిర్ణయించిన కోటా 2.24 000 టన్నులకాగా కేంద్రం సరఫరా చేసినది 1,71 577 టన్నులని ఉపముఖ్యమంత్రి తెలిపారు 1973-74 సంవత్సరానికి నిర్ణయించిన కోటా 2.29 000 టన్నులకాగా 1,67 655 టన్నులు సరఫరా చేశారు

అధికారపక్ష సభ్యులు పతిపక్షసభ్యులు పెక్కు అనుబంధ ప్రశ్నలు వేయడంతో ఎరువులపంపిణీకి సంబంధించిన ప్రశ్నల పరిశీలన ప్రశ్నోత్తరాల సమయం లోదాదాపు అరవైఐదు నిమిషాలు కొనసాగింది. ఉపముఖ్యమంత్రి సమాధానాలపట్ల సభ్యులు చివరకు తీవ్ర అసంతృప్తి ప్రకటించారు

పరిస్థితి తీవ్రతను మంత్రి అర్థంచేసుకోవాలనీ, పరిదినం ఒకే మాసం సమాధానాలు ఇస్తున్నారని శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు.

రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు పంపిణీ పద్ధతులకు సంబంధించిన వివిధ అంశాల పరిశీలనకోసం విధానసభ సభ్యులతో ఒక సమావేశాన్ని నియమించాలని శ్రీ వి శ్రీకృష్ణ కోరారు.

బీహార్‌లో బాలురను సన్నీలలో పొడిచినట్లు లోక్‌సభలో ఆరోపణ

ప్రభుత్వం ప్రకటన చెయ్యాలని డిప్యూటిస్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ మార్చి 30 (పిటిఐ)

బీహార్‌లోని లఖీసరాయ్‌లో బాలురను రిలేషన్‌కిపరం సభ్యులు సన్నీలతో పొడిచినటు చెబుతున్న సంఘటనపై సభలో ప్రకటన చెయ్యాలని విన్న లోక్‌సభలో డిప్యూటి స్పీకర్ శ్రీ జి. జి. స్వెల్ ప్రభుత్వాన్ని ఆదేశించారు.

శ్రీ మధులిమాయే (సోషలిస్టు) ఈ విషయాన్ని సభలో ప్రస్తావించగానే బీహారులో పరిస్థితి స్వయంగా పరిశీలించడానికి ఇప్పుడే తిరిగివచ్చానని చెప్పారు

సభ్యుడు పేర్కొన్న విషయం యదార్థమైతే అదెంతో విషమైన విషయమని డిప్యూటి స్పీకర్ అన్నారు.

నేడే పోలీసు రాఫిల్ డ్రా

హైదరాబాద్, మార్చి 30

ఆదివారంనాడు ఉదయం 10 గంటలకు పత్రికేదారు సేడియంలో పోలీసు వెల్ఫేరు పథకానికి డా॥ ఆరుగురుగుండి ఐదు లక్షల రూపాయల పథకం ఉపమతి చీటిని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు స్వయంగా తీస్తారు.

ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి లాటరీ టికెట్లు ఖరీదు చేసిన వారందరు రావచ్చని కూర్చోవడానికి ఏర్పాట్లు ఉన్నాయని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం జారీచేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

గోధుమ వ్యాపారంలో కొత్తవిధానంపై ప్రభుత్వ అభిశంసనకు యత్నం

న్యూఢిల్లీ మార్చి 30 (పిటిఐ)

గోధుమ టోకు వ్యాపారం స్వాధీనంపై లోగడ రూపొందించిన విధానాన్ని తారుమారు చేసినందుకు పభుత్వాన్ని అభిశంసించే ఉద్దేశంతో రాయిదా తీర్మానం పతిపాదన యత్నాన్ని సన్నలోక్‌సభలో డిప్యూటి స్పీకర్ శ్రీ జి. జి. స్వెల్ అనుమతించలేదు

గోధుమ టోకు వ్యాపారానికి సంబంధించిన పభుత్వ నూతన విధానంపై చర్చకు అవకాశం కల్పించాలన్న పతిపక్షాల కోర్కెకు పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య సమ్మతి తెలిపారు.

సూపర్‌బజార్ సిబ్బంది సంఘం అధ్యక్షుని నిరాహార దీక్ష

హైదరాబాద్, మార్చి 29

సూపర్‌బజార్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. పాండురంగం ఉద్యోగుల కోర్కెలు పూర్తయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్ష పారంభించారని సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణ శర్మ తెలియజేశారు

సూపర్‌బజార్ ఉద్యోగులు గత రెండేళ్లలో ఎప్పుడూ ఉన్నమాలకు దిగలేదని సామరస్య పూర్వకమైన పరిష్కారానికి తామెప్పుడూ సిద్ధమేనని ముఖ్యమంత్రి, సహకార మంత్రి జోక్యం తీసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

గ్రహస్థితి

కుజ కేతువులు వృషభంలో;
శని, మిథునంలో;
రాహువు, వృశ్చికంలో;
బుధ,గురు శుక్రులు, కుంభంలో;
రవి మీనంలో
చంద్రుడు విషువ కటక సింహ కన్యల్లో

మేషం

(అశ్విని భరణి కృత్తిక. 1;
ఏప్రిల్ 16 మే 14 మధ్య పుట్టినవారికి)

ఉద్యోగికి కొంత ఉపయోగం ఎదురౌతుంది మీకు వసరమైన డబ్బు మీచేతికి అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు హెచ్చుగా ఉండడంవల్ల మీరిచేసే మిగుళ్లు కనే మీరు మాత్రం ఉండదు మీకుటుంబంలో వివాహపరమైన శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సాహిత్య కళాంగాలలో మీ ప్రతిభకు రాణింపు ఏర్పడుతుంది నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ఈ వారంలో మీరుచేసే పయాణాలు కొంత శ్రమకలిగినా పయాణానంతరంగానే ఉపయోగపడతాయని చెప్పవచ్చు ఉద్యోగాలలో అభివృద్ధికి దోహదపడు పయత్నాలు ఏతీరుతాయిని అనుకూల ఫలితాలనే ఇస్తాయి. వ్యవసాయదారులు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టువ్యవహారాలు మీకు అనుకూలంగానే పర్యవసానం అవుతాయి మీ ఆరోగ్యం విషయంలో మాత్రం తగిన జాగ్రత్తలు అవసరం.

వృషభం

(కృత్తిక 2.3.4 రోహిణి మృగశిర 1,2 మే 16 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

సోమ మంగళవారాలలో మీరు తలపెట్టకున్న కార్యక్రమాలు విజయవంతమే కాగలుతాయని చెప్పవచ్చు. మీ కీర్తివిషయములో ఉన్నతి కలుగుతుంది మీ తుంటి సహాయ సహకారాలు తప్పక లభిస్తాయి వృత్తులలో, వ్యాపారాలలో త్వరితమైన అభివృద్ధి సాధించే వీలున్నది ఉద్యోగాలలో ఉన్నవారు తాత్కాలికంగానైనా ఉన్నతాధికారులతో విభేదించవలసి అవకాశం ఉంది రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుతారు స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు నెరవేరతాయి పయాణాలు లాభదాయకమే అవుతాయి కాని ఈవారంలో కొంత శ్రమ మాత్రం తప్పదు కోర్టు వ్యవహారాలలో రాజీపడితేనే అనుసరించడమే ఉచితం. పయాణాలు శ్రమదాయకంగా ఉంటాయి కాని ఏకోద్దేశాయిన పయాణాన్ని మాత్రం సాధించి పెట్టగలవని చెప్పవచ్చు.

సింహం

మఘ పుబ్బ ఉత్తర 1 ఆగస్టు 16 సెప్టెంబరు 14 మధ్య పుట్టినవారికి)

ఈ వారం మీరు మీ కార్యక్రమాలను విజయవంతం చేసుకొనడానికి చేసే మీ శక్తి సామర్థ్యాలను సేకరించి అత్యర్థికంగా వినియోగిస్తారు. మీకు ఎలా పరిస్థితులో ఎవరు అడ్డుతగిలినా మీ నిర్ణయాలకు తిరుగు ఉండదు అన్యోన్య నిర్వయమే మీకు తిరుగులేని కార్యాలుగా కాగలుతుంది కాని మీరు నిర్విరామంగా కృషిచేస్తుండడంవల్ల మీ ఆరోగ్యంలో కొంత లోపం తలుగుతుంది మీ కుటుంబ పరిస్థితులు మాత్రం మీకు మనశ్శాంతిని, ఉత్సాహాన్ని అందజేయగలవిగానే ఉంటాయి అర్థిక పరిస్థితి మీకు సంతృప్తి నీయగలుతుందనే చెప్పవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు తమ ప్రైవసాహసాలు పదర్శన ద్వారా పై అధికారుల మెప్పును పొందగల్గుతారు బుధ గురు వారాలలో మీకేవైనా శుభవార్తలందవచ్చు

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2 సెప్టెంబరు 15-అక్టోబర్ 14 మధ్య పుట్టిన వారికి)

ఈవారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరేమీ మిగుల్చుకోలేని అవకాశం ఉంది పోయిన్చు ఉద్యోగాలలోనున్నవారు తమపై అధికారుల మెప్పును పొందడానికి నిర్విరామంగా పనిచేయవలసియుంటుంది వృత్తులలో, వ్యాపారాలలో ఎదురయిన సమస్యలు అత్యాశ్చర్యకరంగా పరిష్కారం అవుతాయి మీ తుంటితో బేధాభిప్రాయాలు ఏర్పడకుండా మీరు తగు జాగ్రత్తలో మెలగడం అవసరం స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు పసుత్తం లాభదాయకం కాకపోవు కొన్ని ముఖ్య కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదావేయవలసియు ఉన్నదు కోర్టు వ్యవహారాలలో ఎంతో మందు మాపుతో నిర్ణయాలు తీసుకొనవలసి యుంటుంది.

తుల

(చిత్త 3, 4, స్వాతి విశాఖ 1, 2, 3 అక్టోబరు 15 నవంబర్ 14 మధ్య పుట్టిన వారికి):-

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగలుతాయి ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారం సహకారాలు కూడా మీకు లభిస్తాయి కాని మీరు మీ ఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయకతప్పక మీ అర్థికపరిస్థితి ఈ వారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది ఎంత పయత్నించినా అనవసరవ్యయాన్ని నిరోధించలేకపోతారు అంత ఆరోగ్యంలో కొంత లోపం తలుగుతుంది మీ కుటుంబ పరిస్థితులు మాత్రం మీకు మనశ్శాంతిని, ఉత్సాహాన్ని అందజేయగలవిగానే ఉంటాయి అర్థిక పరిస్థితి మీకు సంతృప్తి నీయగలుతుందనే చెప్పవచ్చు ఉద్యోగాలలో ఉన్నవారు తమ ప్రైవసాహసాల ప్రదర్శన ద్వారా పై అధికారుల మెప్పును పొందగల్గుతారు బుధ గురు వారాలలో మీకేవైనా శుభవార్తలందవచ్చు

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష జూలై 16. ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీ అంచనాలన్నీ తారుమారు అవుతున్నట్లే కనిపిస్తాయి కాని అత్యాశ్చర్యకరంగా మీ కార్యక్రమాలు సఫలమవుతాయి. అవుతుండడాన్ని మీరు గమనించగలుతారు మీ వృత్తి వ్యాపారాలలో ఏవో తీవ్రమైన సమస్యలు ఎదురౌతూ మీ మనసును తాత్కాలికంగా ఆందోళన కలిగిస్తాయి కాని మీరు దాదాపుగా నిస్పృహచెందే పరిస్థితిలో మీసమస్యలు పరిష్కారం అవుతాయి ఉద్యోగాలలో ఉన్నవారు తమపై అధికారుల మెప్పును పొందడానికి శ్రమించి పనిచేయవలసి యుంటుంది కోర్టు వ్యవహారాలలో రాజీపడితేనే అనుసరించడమే ఉచితం. పయాణాలు శ్రమదాయకంగా ఉంటాయి కాని ఏకోద్దేశాయిన పయాణాన్ని మాత్రం సాధించి పెట్టగలవని చెప్పవచ్చు.

తుల

(విశాఖ 4 వ పేజీలో)

ఈవారం గ్రహబలం

31-3-1974 నుండి 6-4-1974 వరకు

ప్రొఫెసర్ మార్క్, ఎం.ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ 1-9-1118/20. దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44

నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయం

ఆర్.ఒ.సి. నెం 291/ (పకటన నెం) 73

తేది 27-3-74

ఇప్పటివరకు సవరించబడిన 1965 ఆంధ్ర పదేశ్ మున్సిపాలిటీ చట్టము 88 మరియు 114 సెక్షన్ల పకారం

నల్లగొండ మున్సిపాలిటీ కౌన్సిల్‌వారు ది 30.11.73 నం. 74 తీర్మానములో ది 1-4-74 నుండి నల్లగొండ మున్సిపల్ సరిహద్దులలో ఇప్పటివరకు సవరించబడిన 1965 వ సంవత్సరపు ఆంధ్ర పదేశ్ మున్సిపాలిటీ చట్టము 81 మరియు 114 నుండి 119 సెక్షనుల పకారము మరియు జి.ఒ.ఎం.యస్. నెం 470 యం ఎడి 24.3.67 మరియు జి.ఒ.ఎం.యస్. నెం 649 యు ఎడి 26.4.69 నుండలి రూల్స్ మేరకు పకటనలపై పన్ను విధించుటకు పతిపాదించుతూ తీర్మానించి యున్నారు. కౌన్సిల్‌వారి సదరు పతిపాదనను సంవత్సరము ఒక్కసారి తెలియచేయవలసిన పన్నురేటు వివరములతో, ఇప్పటివరకు సవరించబడిన 1965 సంవత్సరము ఆంధ్రపదేశ్ మున్సిపాలిటీల చట్టము సెక్షన్ 81 (3) ననుసరించి పజలయొక్క నిమిత్తమై స్థానికముగాను ది 15.12.73 ఆంధ్రభూమి దిన పత్రికలలోను పకటించబడి సదరు పకటన తారీఖునుండి ఒకనెలలో పలధాలు చేయబడు అభ్యంతరములుగాని సూచనలుగాని కౌన్సిల్‌వారిచే పరిశీలించబడునని పకటించడమైనది

సదరు తీర్మానముపై పజలనుండి యేట్టి అపేక్షణలుగాని సూచనలుగాని రానందున కౌన్సిల్‌వారి తీర్మానము నెం. 74 ది. 30.11.73 నందు 1.4.74 నుండి దిగువ తెలుపబడిన రేట్ షెడ్యూలు పకారము సదరు మున్సిపల్ ఏరియాలో, పకటనలపై పన్ను విధించుటకు పతిపాదనలను కౌన్సిల్‌వారి తీర్మానము నెం. 86, ది 11.2.74 నందు ఖాయపరచబడినది. పకటనలపై యీ దిగువ షెడ్యూలులో తెలిపినరేట్లు పకారము ది. 1.4.74 నుండి పన్ను విధించుటకు ఆంధ్ర పదేశ్ పభుత్వమువారి ఉత్తర్వును జి.ఒ.ఎం.యస్. నెం. 183 ది. 22.3.74 నందు ఆమోదించినారు కావున ఇదుమూలముగ పజలకు తెలియజేయడం యేమనగా;

నల్లగొండ మున్సిపాలిటీ సరిహద్దులలో పకటనలపై ది 11.2.74 తేదికల 86 ఎ నెంబరు మున్సిపాలిటీ కౌన్సిలువారి తీర్మానములో ఖాయపరచిన రేట్లు పకారము ది 1.4.74 నుండి తిరిగి పకటన చేయువరకు యీ దిగువ షెడ్యూలులో తెలిపినరేట్లు పకారము పకటనలపై పన్ను విధించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

1965 సంవత్సరపు ఆంధ్ర పదేశ్ మున్సిపాలిటీ చట్టము 114 ననుసరించి మున్సిపల్ సరిహద్దులలో పకటనలపై పన్ను (Advertisement Tax) విధించబడిన పన్ను.

వరుస సంఖ్య	వివరములు	సంవత్సరపు పన్ను
1	2	3
1.	భూమిమీద బిల్డింగ్స్, గోడ హోర్డింగ్సు, ఫేస్‌పోసు స్టక్చర్సు. మొదలగు వాటిమీద ఇల్యామినేటెడ్‌కాని దీపాలంకరణగాని పకటనలు.	
	'ఎ' 1.00 స్క్వేర్ మీటరు (చ మీ) స్థలమువరకు	రూ. 18-00
	'బి' 1.00 స్క్వేర్ మీటరు పైబడి 2.60 స్క్వే మీ వరకు	రూ 30-00
	'సి' పతి అదనపు 2.60 స్క్వే మీ లేక అందలి భాగము	రూ 30-00
2	ఎడు గురములు తదితర జంతువులబేగానీ మనుషులబేగానీ లాగబడు వాహనములు. సైకిలు లేక ఏదుతిరి వాహనము లేక టాములారు మీది అదపబడు నాన్-ఇల్యామినేటెడ్ దీపాలంకరణ గాని పకటనలు	
	'ఎ' 5.00 స్క్వే మీ స్థలము వరకు	రూ. 120-00
	'బి' పతి అదనము 5.00 స్క్వే. మీ లేక అందలి భాగము లేక తక్కువకు	రూ. 120-00
3.	వాహనములమీద అరపబడు ఇల్యామినేటెడ్ (దీపాలంకరణ) పకటన బోర్డులు	
	'ఎ' 5.00 స్క్వే.మీ స్థలము వరకు	రూ. 240-00
	'బి' పతి అదనపు 5.00 స్క్వే. మీ లేక అందలి తక్కువకు	రూ. 240-00
4	సాన్‌విచ్ బోర్డులు యెన్‌డే ఇల్యామినేటెడ్ కాని పకటన బోర్డులు	
	'ఎ' 1.00 స్క్వే మీ స్థలముకు మించిన పతి బోర్డు	రూ. 24-00
	'బి' 1.00 స్క్వే మీ మించి 2.50 స్క్వే మీ వరకు	రూ. 48-00
	'సి' పతి అదనపు 1.00 స్క్వే మీ లేక అందలి భాగమునకు పతి బోర్డుకు	రూ. 24-00
5.	సాన్‌విచ్ బోర్డుమెన్‌డే మీయందు అల్యూమినేటెడ్ కాబడిన పకటన బోర్డులు	
	'ఎ' 1.00 స్క్వే మీ మించిన పతి బోర్డుకు	రూ. 48-00
	'బి' 1.00 స్క్వే మీ మించిన 2.60 వరకుగల స్క్వే మీ వరకు	రూ 96-00
	'సి' పతి అదనపు 1.00 స్క్వే మీ స్థలమునకు లేక అందలి భాగమునకు	రూ 48-00
6	భూమిమీద బిల్డింగులు, గోడలు, హోర్డింగు ఫేసు పోసు స్టక్చర్సు మొదలగువాటిమీద ఇల్యామినేటెడ్ పకటనలు	
	'ఎ' 0.20 స్క్వే మీ స్థలమువరకు	రూ 24-00
	'బి' 0.20 స్క్వే.మీ పైబడిన 0.60 స్క్వే మీ వరకు	రూ 48-00
	'సి' 0.60 స్క్వే మీ పైబడిన 2.60 స్క్వే మీ వరకు	రూ. 60-00
	'డి' పతి అదనపు 2.60 స్క్వే మీ లేక అందలి భాగములు	రూ. 60-00
7.	పబ్లిక్ పేరులలో తెరమీద లేటన్ సయిడుతోగాని సదరు విధమైన మార్పులలో పబ్లిక్‌పూర్తు చేయబడిన పకటనలు	
	'ఎ' 0.60 స్క్వే మీ వరకు	రూ. 96-00
	'బి

3 రోజుల గొప్ప వేలం అమ్మకం

హైదరాబాద్ మదీనా బిల్డింగ్ లోపల మదీనా వేలం హాలులో

31-3-74 ఆదివారం
ఉదయం 10.00 గంటలకు
1-4-74 సోమవారం
సాయంత్రం 3.00 గంటలకు
2-4-74 మంగళవారం
ఉదయం 10.00 గంటలకు

హైదరాబాద్ పురాతన వస్తువులు సేకరించి పట్టి మచి రిక్వెస్ట్ పాస్ట్ బుక్ బ్రాకెట్లు దాదాలీయుడు ఇ టిరియా గ్లాస్ మార్బుల్ పంగాణి మరియు కంచు బొమ్మల ఎలక్ట్రిక్ టేబుల్ లాంపులు అ ఖుల్ పెయింటింగులు పాత నాణెములు మరియు కళుడ వగైరా సామానులు ఇ తేరాకు డా కేక్ల్ మరియు కర్పెట్లు సోఫా సెట్లు మరియు ఎక్కువ మత్తులో సేకరి చిన గృహోపకరణములు వేలం వేయబడును

సంప్రదించండి :

మహమ్మద్ మహబూబ్

కి శ్రీ మాజీ మహమ్మద్ బాంద్ కుమారుడు గిర్నామెట్ పటిక్ లోన్ పైడ్ అక్షనీర్, ప్రొపయిటరు మదీనా అక్షనీర్స్ ఫోన్ : 48977

(Khan & Sons)

హాబ్ డబ్

అలిండియా రిజిస్టరు నెం. 409

పిల్లల దగు కడుపు నొప్పి, మలబద్ధకము రొమ్ము నొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు ఎక్కడనలో 16 జిల్లాలలో వాడుకలో నున్నది ఈమందు పతి మెడికల్ షాపులో మరియు అన్ని చోట్ల దొరకును ధర 0.45 పైసలు

హాబ్ డబ్ కం,

దేశ దేవాలాల అబుల్ ఖయూం వీధి, మోజంజాహి మార్కెట్, సికిందరాబాద్-1
ఆం. ప. ఫోన్ నెం. 41984

(IZRA)

చిత్రభూమి

తెలుగు కథలతో చలన చిత్రం నిర్మించాలని దేవిక కోరిక

తెలుగులోని మంచి నవలనుగాని కథను గాని చిత్రంగా నిర్మించాలన్న కోర్కెను సినీనటి దేవిక, ఆమె భర్త, చిత్రదర్శకుడు అయిన దేవదాసు గురువారం నగరంలో ఏర్పాటైన ఒక ఇష్టాగోష్ఠి సమావేశంలో వెల్లడించారు.

"శ్రీ గౌరవం" చిత్రం విడుదల సందర్భంగా నగరానికి వచ్చిన దేవిక దేవదాసులను నగరంలోని రచయితలు పతికా పతినిధులకు పరిచయం చేయడానికి అంబల్ ప్రభాసి ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఫిలిమ్ఫేర్ ఈ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని ఏర్పాటు చేశారు కవి డాక్టర్ సి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు

రచయితలు పిలిపించిన అభిప్రాయాలకు సమాధానమిస్తూ దేవదాసు మనోవికాసం చెందని ఒక అమ్మాయి కథను చెప్పాలని తీసుకున్నామని అరవంలో అదివిజయవంతమైనదని సెన్సార్ వారు కూడా పశంసించారని అన్నారు దీనినే తెలుగులో పునర్నిర్మించారు తెలుగు వారికి ఈ కథ నచ్చదనము దేశాందరు చెప్పినప్పటికి నిర్మించామని అన్నారు కథానాయికపై అమాయిత్యం చేసినదెవరు అనే వివయంలో కల్పించిన సస్పెన్సు ప్రేక్షకుల ఊహకందని మలుపు తిప్పే ఉద్దేశ్యంతోనే అలా చేశామని ఔచిత్యభంగం గురించి వచ్చిన ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు సుప్రసిద్ధగాయకుడు శ్రీ మతి ఇళయరాజా సంగీతంలో ఈ విషయ్ దేశారు ఎలాగ చేశారు గురించి కూడా అమనూ చెప్పారు. శ్రీమతి తుగా తనకిష్టమైన తెలుగు కథలను చిత్రాలుగా తీయాలనే సూచనచేశారు శ్రీమతి సి ఆనందారావు కూడా మాట్లాడారు శ్రీమతి పద్మశాలి సోమేశ్వర్ చిత్రంలోని ఒక్క అంశాన్ని తీసుకొని దానిలో అసహజత్వాన్ని ఎత్తిచూపారు

శ్రీ ఎన్ మాధవన్ కృతజ్ఞతా సందేశాలు అర్పించారు.

* * *

పెద్దలు మారాలి

తుర్లపాటి కుటుంబరావు పౌండేషన్స్ వారి "పెద్దలు మారండి"లో పిల్లలు చెడిపోవడానికి పెద్దలే బాధ్యులని అందుచేత వారు మారాలని రెడ్డి చెప్పారు ఇందుకోసం మూడు కుటుంబాలను తీసుకున్నారు ఒక సంపన్న కుటుంబంలో పిల్లలను కితనమన కమతిడ ఇతో ఏ మాత్రం స్వేచ్ఛ లేకుండా పెరుగుతారు మరో సంపన్న కుటుంబంలో తల్లి ఏకైక కుమారుడిని అతిగారాబం చేస్తుంది మూడవది పేదకుటుంబం అనసంఖ్యాకులు పెరిగి పోతుంటుంది తిండికి కూడా సరిగా ఉండదు

ఈ మూడు పద్ధతులూ తప్పేనని చూపదలచారు కాని చివరికి మామూలు క్రైమ్ స్టోరీ చిత్రంగా మార్చి సారు ఇనుక పోలీసు అధికారి జీవితంలో అగ్గువ్యచిత్రం చివరన చేసిన నీతిబోధ ఎవరికి రుచించదు ఈ చిత్రకథను వి. సరోజనీదేవి ఆదుర్తి కామేశ్వరి డి యల్ నారాయణ కలిసి రాశారట పి. పద్మశేఖరి రెడ్డి దర్శకత్వం వహించారు. గమ్మత్తు అంటే ఒక అంశగా, కృష్ణ ఇమేజ్ పరోక్షంగా సమజాదికి నిర్మాత మూడవ అంశంగా నటించారు. విలన్‌గా సత్యనారాయణ మామూలే

నారాయణరెడ్డి రాసిన ఒకటి రెండు మంచి పాటలున్నాయి. సంగీతం కూడా పర్వాలేదు నటనం లేపమేమీ లేదు, కాని పరిస్థితులు పెట్టకుని పేసే ప్రభావం ఏమీ లేదు ఈ చిత్రాన్ని డి యల్ నారాయణ జి మాధవరావు నిర్మించారు సౌజన్యచిత్ర పేరున శ్రీధరకామారావు శ్రీ పాంత లో విడుదల చేశారు

జీవనతరంగాలకు ఫిలిమ్ఫేర్ అవార్డు

ఫిలిమ్ఫేర్ అంగపక్ష పత్రిక యేటేటా ఉత్తమచిత్రాలకు ఇచ్చే అవార్డులలో తెలుగు చిత్రాల వర్గంలో జీవనతరంగాలకు అవార్డు లభించినది ఉత్తమ దర్శకుడుగా బాపి నేని రామారావు జీవనతరంగాలు, ఉత్తమ నటుడుగా అక్కినేని నాగేశ్వరరావు (మాయపురాని మనిషి) ఉత్తమ నటిగా జయశ్రీ జీవనతరంగాలు, అవార్డులు పొందారు

గ్రహబలం

(శివ పేజీ తరువాయి)

వారం పేదోరీతిగా కొంత దనవనష్టం కలిగే సూచనలకూడా ఉన్నాయి దొంగలకు పేరే వణ కలిగించే పరిస్థితులు మీ యిష్టప్రకారం లేకుండా జాగ్రత్తపడడం అవసరం పయాణాలు చేసేపుడు జేబుదొంగలవల్ల అపమత్తంగా వ్యవహరించడం అవసరం వాహనాల నడపడంలో ఏ మాత్రమాత్రం పాటు కూడదు మీ ఆరోగ్య విషయంలో కూడా శ్రద్ధ అవసరం.

వృశ్చికం

విశాఖ 4 అనూరాధ జ్యేష్ఠ నవంబరు 16 డిసెంబరు 14 మధ్య పుటిన వారికి ;-

అన్ని విషయాలలోనూ అధికంగా అటంకాలే ఎదురై నిస్పృహ కలిగిన క్రమంగా మీకు అనకూలమైన పరిస్థితులు ఏర్పడి మీ కార్యక్రమాలు బాగాభాగం విజయవంతం కాగలుతాయి మీ బాధ్యతాతుర్యం మీకి విషయంలో అనేక విధాలుగా తోడ్పడుతుంది మీ ఆరోగ్యస్థితి ఈ వారంలో మీకు బాగా సంతృప్తి నీయగలదు ది అది సోమవారాలలో అదృష్టం బాగా హెచ్చుగా ఉండడము అవసరమైన డబ్బు సకాలంలో చేతికి అందకపోవడమూ మీకు కొంత ఆందోళన కలిగిస్తాయి కాని గురు శుక్ర వారాలలో మీరు ఉహించని రీతిలో ఆదాయం పెరుగుతుంది మీ కుటుంబసభ్యులకి వ్యక్తులకి విలువైన వస్తువులు కొనుగోలు చేసే వీలు కూడా ఉన్నది అన్ని విషయాలలోనూ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1, డిసెంబర్ 16-జనవరి 13 మధ్యపుటినవారికి

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నారాదిని శుక్ర శనివారాలలో నిర్వహించ ప్రయత్నించడం మంచిది మిగిలిన దినాలలో మీకంతగా అనుకూలమైన వాతావరణం ఏర్పడక పోవచ్చు. ఇంతకాలము నిరుద్యోగులుగా ఉన్నవారు ఏదో ఒక ఉద్యోగంలోనో వృత్తిలోనో చేరే అవకాశం ఉంది. వ్యాపారంలో పస్తుతం మార్పులు చేయడం అంతగా మంచిదికాదు సాధ్యమైన అవరితూ ఉన్నవాటిని అభివృద్ధి చేసుకొనేందుకు కృషి జరపడమే ఉత్తమం. మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది అవసరాలకు సరిపోయేటంత డబ్బు మీకు ఎప్పుడూ ఏదో రీతిగా మీచేతికి అందుతూనే ఉంటుంది రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగలుతారు.

మకరం

ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం, ధనిష్ఠ జనవరి 14 పి బవరి 14 మధ్యపుటినవారికి

అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది దిల్లుకు కూడా అంత హెచ్చుగా లేనందు వల్లమీరిలా లోతగిన-త హెచ్చుగా ఆనే ఏ భవిష్యదవసరాలకై నిలువచేసుకొనగల్గుతారు ఉద్యోగాలలోఉన్నవారు తాత్కాలికంగానైనా ఉన్నతాధికారాలలో నియోగింపబడే అవకాశముంది నిరుద్యోగులుగా వున్నవారు ఏదో ఒక ఉద్యోగంలో చేరిపోయే అవకాశముంది స్వతంత్రులూ వ్యాపారాలు త్వరితమైన అభివృద్ధి పొంది దగలుతాయి. కోరు వ్యవహారాలు మీకు విజయాన్ని పొందించిపెట్టగలవు మీకు చుట్టాలలో శుభకార్య ప్రయత్నాలు నేరవేరుతాయి దూరంలోఉన్న మీ బంధువులు గురించిన శుభవార్తలందుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3 4 శతభిషం పూర్వాభాద్ర 1 2 3 పి బవరి 15 మార్చి 14 మధ్యపుటినవారికి

ఏ విషయంలోనూ తెవ్వకొనదగినంతటి అభివృద్ధి సాధించే వీలు లేకపోయినా మీ ప్రయత్నమేదీ వృథా కాదనిమాత్రం నిశ్చయంగా చెప్పగలము ఈ వారమంతా ఏదో రీతిగా మీచేతికి డబ్బు అందుతూనే ఉంటుంది కాని అది హెచ్చు మొత్తాలలో ఉండదు అందువల్ల మీరు ఎంత ప్రయత్నించినా ఏ మాత్రమూ నిలువ చేసుకొనే అవకాశం ఉండదు ఉద్యోగాలలో ఉన్నవారు తమ పనిలో నేర్పరితనాన్ని ప్రదర్శించి పెద్దవారుల మన్ననను పొందగలుతారు వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూ వాటివలన మీరు సమయోచితమైన నిర్ణయాలు తీసుకొని వాటిని పరిష్కరించివేయగలుతారు. వయోజనులు కొంత శ్రమపడి చినా ఏ కొంతయినా వలదాయకంగానే ఉంటుయని చెప్పగలము.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి మార్చి 15 ఏ ప్రిల్ 14 మధ్య పుటిన వారికి

ఈ వారం హెచ్చు మొత్తాలలో డబ్బు అందుటే కనబడుతోంది నిరుద్యోగులూ వారాలలో ధనాదాయం ఏర్పడే సూచనలు కానరాకపోవడమూ మీ మనస్సుకు తాత్కాలికంగా ఆందోళన కల్గిస్తాయి మీరి వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలను కొన్నింటిని తాత్కాలికంగా వాయిదా వేయవలసిన అవసరం కూడా ఏర్పడగలదు కాని కొన్ని ముఖ్యవిషయాలలో మాత్రం మీరు తప్పక విజయాన్ని సాధించగలుగుతారు ఈ విషయంలో ఉన్నతాధికారుల మీ మీద సహాయ సహకారాలు మీకు లభిస్తాయి. నిరుద్యోగులుగా ఉన్నవారికి తాత్కాలిక ధనాదాయమార్గాలు ఏర్పడే సూచనలున్నాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికి చేసుకున్న ప్రయత్నాలు కొంత ఆలస్యంగా ఫలిస్తాయి ఈ శుక్ర శనివారాలలో మీకేవయినా శుభవార్తలందవచ్చు

ఇందుకు సంబంధించిన వారికి

తెల్యజేయునదేమనగా శ్రీ కాప్టన్ అశోక్ పుపాల 1-4-74 తేదీ నుండి మావద్ద ఉద్యోగంలో వుండరు ఈ తేదీ నుండి మా తరపున ప్రాతినిధ్యం వహించరు

మేనేజ్‌మెంట్
రాడియంట్ ఇంజనీరింగ్ కంపెని
అశోక్ పానిక్స్

నిరాశా జీవితానికి ఆశాజ్యోతి

జీవితానందము అనుభవించుటకు 24 సంవత్సరాల అనుభవంగల డా॥ రాయ్ సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి నరములబలహీనత అమెరికన్ మిషనల్ ద్వారాబాగుచేయబడును

సమయం ఉ 8-00 నుండి రాత్రి 9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్ EST D-1950

డా॥ రాయ్
గుప్తరోగముల నిపుణుడు

సెకండ్ మిలిటరీరోడ్ మనోహర్ టాకీసువద్ద
సికిందరాబాద్ ఫోన్: 72184

(ఆదివారం అస్పత్రి పనిచేయును)



హరిచంద్ శ్రీగోపాలు వారి వారి, తిర్ల.6

హైదరాబాద్ స్టాకిస్టు.
బాలిక్ స్టోర్ సుల్తాన్ బజార్
రాయల్ ఫుడ్ స్టోర్ మొజంజాహి మార్కెట్

మైక్రోఫైన్డ్ ఆస్ట్రో

త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది
కనుకనే మామూలు పిత్తుల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.



నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ట్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

A.G.58 TL

ఏజన్సీ ఎగ్జిక్యూటివ్‌లు

త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న చిట్‌ఫండ్ సంస్థ సహకార ఏజన్సీ ఎగ్జిక్యూటివ్‌లుగా నియమింపబడటానికి ఉత్సాహవంతులయిన యువతీ, యువకులను ఆహ్వానిస్తుంది.

అభ్యర్థులు 20-30 సంవత్సరాల వయసు వారై వుండాలి. మంచి విద్యార్హతతో పాటు, వ్యవహార జ్ఞానం కలిగి వుండటం అవసరం. ఇంగ్లీషుతో పాటు తెలుగు లేక ఉర్దూ భాషలలో పరిచయం కలిగిన వారై వుండాలి. సాధారణ కిరాణా వంటి రంగాలలో సేల్స్ అనుభవం అదనపు అర్హతగా పరిగణింపబడుతుంది.

ప్రారంభ శిక్షణ పూర్తయ్యాక, అభ్యర్థులు ఆరు నెలల పాటు ప్రొబేషన్ గడువులో వుంటారు. ఈ సమయంలో మంచిగా నిర్ణయించబడిన అలవెన్స్ చెల్లించ బడుతుంది. ప్రొబేషన్ గడువు తర్వాత అర్హులైన అభ్యర్థులు సంస్థలో అమలులో వున్న గ్రేడు అండు ఏజన్సీ ఎగ్జిక్యూటివ్‌లుగా నియమింపబడతారు.

మీ అర్హతలు, అనుభవాలను స్పష్టంగా వివరిస్తూ, స్వంత చిరునామాతో దరఖాస్తులను 'పర్సనల్ మేనేజరు, సహాయత చిట్ ఫండ్స్ నెం. 5 టాటా అవెన్యూ, సాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500 001'కు పంపగలరు లేదా సంస్థ కార్యాలయంలో సమర్పించండి.

దరఖాస్తులు అతిరహస్యంగా పరిశీలింపబడతాయి

సహాయత

హైదరాబాద్ జైసీస్

వ్యక్తిగతాభివృద్ధి కై యువకుల ఆర్గనైజేషన్ సమర్పించు

సంస్థ కార్యకలాపాల సహాయార్థం ఇమేజ్ ఆఫ్ ఇండియాలో

పముఖ సినీతార

ఆషా పారేఖ్

పాల్గొనుచున్న భారతీయ నృత్యాల గొప్ప కార్యక్రమం

మరియు అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన "తలినృత్యం" ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో

27-4-1974 రాత్రి 9-00 గంటలకు

టికెట్లు రు 100/- 50/- 25/- 15/- 10/-

టికెట్లు పదేశాలు: కతి కుమార్ సోర్స్, అబిడ్స్/ఎమ్ జి రోడ్
సొసైటీ స్టోర్స్: విజయ మెడికల్ హాల్
బాలమహల్ సికిందరాబాద్/హైదరాబాద్
సిల్క్ సెంటర్-అబిడ్స్ సర్కిల్
సందన బిప్ రిటిగ్ ఇన్‌స్టిట్యూట్-కోఠి-హైదరాబాద్
మురళీకళ, బాలవేణుగోపాల్ రోడ్ సికిందరాబాద్
హోటల్ స్వాగత్-చిక్కడపల్లి
మదీనా హోటల్-పత్తర్‌గట్టి
మహావీర్ డెకెసన్-సుల్తాన్‌బజార్

ఇతర వివరాలు, బుకింగ్‌కు సంప్రదించండి

చైర్మన్, టికెట్ సేల్స్ కమిటీ

జె సి ఇ రామ్ టి బుల్లా ఫోన్: 48878

ఆమె మౌన అంగీకారం

ఆమెకు తలను ఆయన ఉప్పు చేయడమే. గ్వాలియర్ మాటింగు దరించే ఆయన సాధారణ వ్యక్తి కాదు. ఆయనకు ఆమె మౌనాంగీకారం లభించింది.

గ్వాలియర్ సూటింగ్

అనుమతి పొందిన డీలర్లు

జవాహర్ వీరేశలింగం
సెక్రటోరియం

జాలూరి మాన్షన్ మొదటి అంతస్తు, ఇనగాలీ బజార్ సికిందరాబాద్

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

రుచులు చిందేది.
కమ్మదనాలు విరిసేది,
ఉత్సాహాన్ని పెంచేది
దాహాన్ని తీర్చేది,
ఉత్తేజాన్నిచ్చేది.
గోల్డ్ స్పాట®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది.
పూర్వాచారపరాయణులకైనా,
స్వేచ్ఛను వాంఛించేవారికైనా,
మితవాదులకైనా, తీవ్రవాదులకైనా,
మరే పార్టీవారికైనా సరే
చెక్కుచెదరని ఆనందోత్సాహాలనిచ్చేది
గోల్డ్ స్పాట్!

Gold Spot
కలిపిన్డ్ ప్రేడ్ మార్కు
ఆరెంజ్ కమ్మదనాలు గల
గోల్డ్ స్పాట్ తయారీ మరియు
సువాసనలు, రుచిగల పదార్థాలు కలదు.

AIYARS-PB.1[illegible]